క్లుప్తంగా

పొదుపు సంఘాల అభివృద్ధికి కృషి



శిక్షణ ఇస్తున్న మురళి

ఓజిలి: రాష్ట్రంలో పొదుపు సంఘాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని ఏసీ మురళి అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో లోకోస్ యాప్‌పై వీఓఏ, సీసీలకు శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతులు నాలుగు రోజులపాటు జరుగుతాయని సభ్యులు తప్పకు హాజరుకావాలని చెప్పారు. ఏపీఎం నిర్మలమ్మ, సీసీలు శ్రీనివాసులు, వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు.

యంత్ర పరికరాల అందజేత



యంత్ర పరికరాలను అందజేస్తున్న అధికారులు

చిల్లకూరు: మండలంలోని ఓడూరు, కడివేడు గ్రామాల్లోని ఆర్బీకేల పరిధిలో ఏర్పాటు చేసిన రైతు సంఘాలకు యంత్ర పరికరాలను శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. ఓడూరులో వ్యవసాయశాఖాధికారిణి గూడూరు భవాని, వ్యవసాయ సహాయకులు సరిత, ఉద్యానశాఖ సహాయకులు నాగరత్నమ్మ పాల్గొన్నారు.

నీట్ కేంద్రం పరిశీలన

తడ: నీట్ పరీక్ష కోసం తడ మండలం, కొండూరు గ్రామంలోని పద్మావతీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని తడ తహసీల్దార్ కటారి జయజయరావు శనివారం పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు, పరీక్ష నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయింపు



భూమిని కేటాయింపు అప్పగిస్తున్న తహసీల్దార్

సూళ్లూరుపేట: పట్టణంలోని క్రైస్తవులకు గోపాలరెడ్డిపాళెం పంచాయతీ పరిధిలోని 109–2 సర్వేనంబర్‌లో ఒక ఎకరా ఉప్పు కొటారు భూమిని కేటాయించి శనివారం స్థానిక తహసీల్దార్ కే.రవికుమార్ నుంచి యూనైటెడ్ క్రిస్టియన్ ఫెడరేషన్ ప్రతినిధులు అందుకున్నారు. ఫెడరేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే కిలివేటి, ఎంపీ గురుమూర్తి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి, తహసీల్దార్ రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ ప్రతినిధులు ఎ.ప్రసాదరావు, పాస్టర్లు సురేష్‌బాబు, ఎం ప్రభుదాస్, ఆకుల పాల్, రవికుమార్, ఇమ్మానుయేల్, మోషే, సరిషేపాను పాల్గొన్నారు.

గరుడ వాహనంపై చెన్నకేశవస్వామి



గూడూరు: స్థానిక కరణాల వీధిలో వెలసియున్న చెన్నకేశవస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు గరుడవాహనంపై భక్తులకు కటాక్షించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై వాహనసేవను తిలకించారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

నాయుడుపేటటౌన్: పట్టణంలోని అల్యూమినియం కిటికీలు తయారు చేసే పరిశ్రమలో పనిచేసేందుకు వచ్చిన నాని(25) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో అమరాగార్డెన్ వీధిలోని ఓ ఇంట్లో మూడో అంతస్తు మిద్దెపై శనివారం రాత్రి మృతిచెందాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. గుంటూరు ప్రాంతానికి చెందిన యువకుడు ఇక్కడి పరిశ్రమలో పనిచేసేందుకు వచ్చి ఆరోగ్యం సరిగా లేక శుక్రవారం స్థానిక వైద్యశాలలో చికిత్స తీసుకున్నాడని ఏమైందో ఏమో రాత్రి మిద్దెపై మృతి చెంది ఉండడాన్ని గుర్తించి నట్లు పరిశ్రమ యజమాని చిన్నా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకుని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పెంచలకోన హుండీల లెక్కింపు



రాపూరు: పెంచలకోనలో బ్రహ్మోత్సవాలు మూడు ఆలయాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీలలోని కానుకలను శనివారం లెక్కించినట్లు ఆలయ చైర్మన్ చెన్నుబిరుపాలెంరెడ్డి, జిల్లా దేవదాయశాఖ అధికారి శ్రీనివాసులురెడ్డి, ఈఓ జనార్దన్‌రెడ్డి తెలిపారు. లెక్కింపులో రూ.24లక్షల 26వేల నగదు, బంగారం 71 గ్రాములు, వెండి 2కేజీల 900గ్రాములు వచ్చినట్టు పేర్కొన్నారు.

గడప గడపలో జగనన్న పథకాలు

• ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



సూళ్లూరులో లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: గడప గడపలో జగనన్న సంక్షేమ పథకాలు వెల్లివిరుస్తున్నాయని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలోని 9వార్డు కౌన్సిలర్ కడూరు లక్ష్మీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం బొగ్గుల కాలనీ, సూళ్లూరు, సాయంత్రం 17వ వార్డు కౌన్సిలర్ మీజూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహదేవయ్యనగర్, క్రిస్టియన్ పేట ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే 375 ఇళ్లకు వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సూళ్లూరు ప్రాంత నాయకులు కామిరెడ్డి మోహన్‌రాజారెడ్డి ఆధ్వర్యంలో నవరత్నాల కేక్‌ను కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ఆశయాలతో పనిచేసి ప్రజలకు ఇంకా మెరుగైన పాలన అందజేసేందుకు ముఖ్యమంత్రి నిరంతరం తపిస్తున్నారని అన్నారు. మళ్లీ ప్రజలు జగనన్ననే దీవించేందుకు సిద్ధమయ్యారని, ఇక టీడీపీ, జనసేన శంకరగిరి మాన్యాలు పట్టవలసిన సమయం కూడా దగ్గరపడిందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కమిషనర్ నరేంద్రకుమార్, వైస్ చైర్మన్‌లు పోలూరు పద్మ మిల్టన్, చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్ ముత్తుకూరు లక్ష్మమ్మ, పొన్నా మునిప్రసాద్, నాగేశ్వరాలయం చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రమణ్యస్వామిరెడ్డి, బాలాంజేయస్వామి చైర్మన్ అయితా శ్రీధర్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకులు ప్రసాద్, జెట్టి వేణుయాదవ్, కోఆప్షన్ సభ్యులు బాబూరావు, మెప్మా అధ్యక్షురాలు స్వప్న, నేతలు సురేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రజాభిప్రాయ సేకరణ



మాట్లాడుతున్న డీఆర్‌ఓ శ్రీనివాసరావు

చిల్లకూరు: మండలంలోని తీపనూరు గ్రామ సమీపంలో క్వార్ట్జ్ మైనింగ్ చేసేందుకు శనివారం గ్రామ సమీపంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని తీపనూరు సర్వే నంబర్ 33లో 16.123 హెక్టార్లలో తెల్లరాయి తవ్వి తీసుకునేందుకు అనుమతులు కోరుతూ దరఖాస్తు చేసుకోగా అక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉందనే విషయంపై రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సంయుక్తంగా ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, కాలుష్య నియంత్ర మండలి రీజనల్ అధికారి నరేంద్రబాబు, తహసిల్దార్ అజ్మతుల్లాఖాన్, ఆర్ఐ రమ్యస్వాతి, వీఆర్‌ఓ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి జమీర్‌బాషా, సర్పంచ్ దొడ్డగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సిలికా మైన్ కేటాయింపుపై ప్రజాభిప్రాయం



గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

కోట: మండలంలోని కొత్తపట్నం పరిధిలోని సర్వేనంబర్ 783లో సిలికా శాండ్ మైనింగ్ కేటాయింపుపై శనివారం కొత్తపట్నంలో పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపారు. తిరుపతి జిల్లా డీఆర్‌ఓ శ్రీనివాసరావు హాజరై కొత్తపట్నంలో గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఓపెన్‌కాస్ట్ పద్ధతిలో 5.3 హెక్టార్లలో సిలికా ప్రాజెక్ట్‌ను కే.శ్రీనివాసులురెడ్డికి అప్పగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామస్తులు అంగీకారం తెలిపారు. అయితే ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికులు మాట్లాడుతూ సిలికా మైన్ దక్కించుకున్న వారు గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. గ్రామంలో మౌలిక అవసరాలు తీర్చాలన్నారు. రోడ్లు దెబ్బతినకుండా మరమ్మతులు జరిపించాలన్నారు. నెరవేరుస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ప్రజాభిప్రాయ సేకరణ ముగిసింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు నరేంద్రబాబు, మదనమోహన్ రెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో జెడ్పీ చైర్‌పర్సన్



అరుణమ్మకు చిత్రపటాన్ని అందిస్తున్న అధికారులు

రాపూరు: పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, ఆంజనేయస్వామిని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ శనివారం రాత్రి దర్శించుకున్నారు. ఈమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికి మూడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, దేవస్థాన తీర్థప్రసాదాలను అందజేశారు. ఈమె వెంట చైర్మన్ చెన్నుబిరుపాలెంరెడ్డి, ఈఓ జనార్దన్‌రెడ్డి, ప్రధానార్చకులు సీతారామయ్యస్వామి పాల్గొన్నారు.

పదిలో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు

గూడూరు: శనివారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో గూడూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. పట్టణంతో పాటు రూరల్, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో మొత్తం 2,402 మంది పరీక్షలు రాయగా, 1,501 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో నియోజకవర్గంలో 62.48 ఉత్తీర్ణత శాతం లభించింది. కోట మండలంలో 72 శాతం అత్యధిక ఫలితాలు పొందగా, గూడూరు పట్టణంతోపాటు రూరల్ మండలంలో అత్యల్పంగా 61.5 శాతం ఫలితాలు మాత్రమే వచ్చాయి. ఈ క్రమంలో గూడూరు పట్టణం, రూరల్ మండలాల్లోని అన్ని పాఠశాలల నుంచి 690 మంది పరీక్ష రాయగా, 369 మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. చిల్లకూరు మండలంలో 468 మంది పరీక్షలు రాయగా, 261 మంది ఉత్తీర్ణులయ్యారు, దీంతో 64 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వాకాడు మండలంలో 186 మంది పరీక్షలు రాయగా, 116 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో ఉత్తీర్ణత శాతం 62గా అధికారులు తెలిపారు. కోట మండలంలో మొత్తం 745 మంది పరీక్షలు రాయగా, 535 మంది ఉత్తీర్ణులై, అత్యధికంగా 72 శాతం ఫలితాలు సాధించారు. అలాగే చిట్టమూరు మండలంలో 468 మంది పరీక్షలు రాయగా, 261 మంది ఉత్తీర్ణులై 64 శాతం ఫలితాలను సాధించారు.

వెంకటగిరిలో

వెంకటగిరి: వెంకటగిరి అర్బన్, రూరల్ పరిధిలోని మొత్తం 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 714 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరుకాగా వారిలో 442 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. వెంకటగిరిలో ఉత్తీర్ణత శాతం 62 శాతమని తెలిపారు.

సూళ్లూరుపేట నియోజకవర్గంలో..

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వున్న 47 జిల్లా పరిషత్ హైస్కూల్స్, గురుకుల, మోడల్ స్కూల్, కస్తూరిబా స్కూల్స్ కలిపి పదో తరగతి పరీక్షల్లో 61.75 శాతం ఉత్తీర్ణతను సాధించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 47 స్కూల్స్ నుంచి 2,578 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 1,592 మంది ఉత్తీర్ణులయ్యారు. సూళ్లూరుపేట మండలంలో 56.85 శాతం, నాయుడుపేట మండలంలో 63 శాతం, పెళ్లకూరు మండలంలో 80 శాతం, ఓజిలి మండలంలో 60.9 శాతం, దొరవారిసత్రం మండలంలో 65.85 శాతం, తడలో 53 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

తడ: మండలంలోని అక్కంపేట ఏపీ మోడల్ స్కూల్‌లో 2023–24 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో ఈనెల 9నుంచి 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పాఠశాల ప్రిన్సిపల్ కే సౌజన్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఎస్‌సీ, ఎస్‌టీలు రూ.75, బీసీ, ఓసీ విద్యార్థులు రూ.150 ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకునే సమయంలో ఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం 9490697556, 8919066398 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రగతి విద్యానికేతన్ ప్రతిభ

కోట: పది పరీక్ష ఫలితాల్లో కోటలోని శ్రీ ప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. వందశాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ కిషోర్‌బాబు తెలిపారు.

● కోలాహలంగా కన్యకాపరమేశ్వరి గ్రామోత్సవం



పుష్పాలంకరణలో విహరిస్తున్న అమ్మవారు

గూడూరు: కన్యకాపరమేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని గాంధీబొమ్మ కూడలి ప్రాంతంలో వెలసియున్న శ్రీ కన్యకా పరమేశ్వరి శత వార్షిక కుంభాభిషేక మహోత్సవాలు శుక్రవారం రాత్రి జరిగిన గ్రామోత్సవంతో ముగిశాయి.



కోలాటాల ప్రదర్శనలో మహిళలు

దెబ్బతిన్న నిమ్మచెట్ల పరిశీలన



నిమ్మచెట్లను పరిశీలిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

రాపూరు: మండలంలోని ఏపూరు గ్రామంలో ఇటీవల కురిసిన గాలి, వానలకు దెబ్బతిన్న నిమ్మచెట్లను గుంటూరు ఉద్యానవనశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు దెబ్బతిన్న నిమ్మచెట్లను పరిశీలించి అంచనాలు సిద్ధం చేసి నివేదిక ప్రభుత్వానికి అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట జిల్లా ఉద్యానవన అధికారి సుబ్బారెడ్డి, మండల ఉద్యానవన అధికారి ఆనంద్, వ్యవసాయ సిబ్బంది తిరుమలతేజ, తేజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

కనులపండువగా పుష్పయాగం

దిల్లకూరు: కలవకొండ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన శనివారం స్వామి, అమ్మవార్లకు పుష్పయాగం నిర్వహించారు. స్వామివారికి అభిషేకం చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం వివిధ రకాల పూలతో పుష్పయాగం చేపట్టి రాత్రికి ఏకాంత సేవ



పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి

ఓజిలి: అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషిచేయాలని ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీఓ రజనీకాంత్ శనివారం నిర్వహించారు. విద్య, వైద్యం, ఐసీడీఎస్, వ్యవసాయ, ఉద్యానశాఖ, రెవెన్యూ శాఖల అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వర్షాలకు పంటలు దెబ్బతినడంతో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వసభ్య సమావేశానికి అధికారులు, సర్పంచ్, ఎంపీటీసీలు అందరూ తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీఓ సూచించారని తెలిపారు. కార్యక్రమంలో డిటీ పవన్‌కుమార్, వైస్ ఎంపీపీలు లెక్కల ప్రసాద్, ఉడ్యా, తుపాకుల మీనాక్షి, పీఏసీఎస్ అధ్యక్షులు ఉత్సూరు శోభారాణి, ఎద్దల రాజారామిరెడ్డి, ఎంపీటీసీలు యల్లారాజు ప్రసాద్‌రాజు, జి.రఘురామరాజు, నవీన్ పాల్గొన్నారు.